

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 08 నవంబర్ 2025 పేజీలు 8




ప్రయాణం సాఫీగా సాగించేలా, ప్రయాణికులకు అవసరమైన సేవలు

రహదారుల వెంట ఆయా కోడ్‌లతో కూడిన బోర్డులు ఈ నెలలోపు ఏర్పాటు

## జాతీయ రహదారులపై క్యూఆర్ కోడ్‌లు

**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధిః**
జాతీయ రహదారులపై ప్రయాణం సాఫీగా సాగించేలా, ప్రయాణికులకు అవసరమైన సేవలు అందించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా క్యూఆర్ (క్విక్ రియాక్షన్) కోడ్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది. రహదారుల వెంట ఆయా కోడ్‌లతో కూడిన బోర్డులు ఈ నెలలోపు ఏర్పాటు చేయనున్నారు.

**ఎందుకంటే..**

జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో ఏదైనా అత్యవసరమైతే ఎవరిని సంప్రదించాలో తెలియక తికమకపడుతుంటారు. పెట్రోల్ అయిపోయినా ఇబ్బంది పడాల్సిందే. ఇలా ప్రయాణంలో మనక్కావాల్సిన సమాచారం కరవై అవస్థలు పడుతుంటారు. ఈ సమస్య ఎదురుకాకుండా ఉండేందుకు క్యూఆర్ కోడ్ బోర్డులు ఏర్పాటుచేయనున్నారు.

**ఎక్కడెక్కడ ఉంటాయంటే..**

టోల్‌ప్లాజాలు, ట్రక్ లే బై ప్రాంతాలు, ప్రధాన పట్టణాలు, నగరాల ఎంట్రీ రోడ్లు, స్లిప్ రోడ్లు, హైవే ప్రారంభం, ముగింపు ప్రాంతాలు, ప్రధాన కూడళు ,, సర్వీస్ కేంద్రాలు, పెట్రోల్ బంక్‌లు వంటి ప్రాంతాలు..

**ఏం చేయాలి..**

ఎంపిక చేసిన ప్రదేశాల్లో, వాహన చోదకులకు సులువుగా అర్థమయ్యేలా మూడు భాషల్లో ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే పూర్తి వివరాలు ఫోన్ తెరపై కనిపిస్తాయి. మనకు అవసరమైన అంశంపై క్లిక్ చేస్తే సదరు సమాచారం తెలిసిపోతుంది.

**ఏమేం తెలుసుకోవచ్చంటే..**

ఎన్‌హెచ్ నిర్మాణం, నిర్వహణ కాలం, అత్యవసర హెల్ప్‌లైన్ నంబరు రహదారి సంఖ్యతో పాటు ప్రాజెక్టు వైశాల్యం, పొడవు.
హైవే పెట్రోలింగ్, టోల్, ప్రాజెక్ట్ మేనేజర్, ఇతర అధికారుల నంబర్లు.
సమీపంలోని ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు,శౌచాలయాలు,
పోలీస్‌స్టేషన్లు, రెస్టారెంట్లు.పంక్చర్ దుకాణాలు, వాహన సర్వీస్ స్టేషన్లు,
ఈ-ఛార్జింగ్ స్టేషన్ల వివరాలు. హైవే పక్కన ఉండే రెస్ట్ ఏరియాలు.

## పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకే వందేమాతర గీతాలాపన

ఈ రోజు చారిత్రాత్మక దినం
బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుంది
మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశం
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరోః**
పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయగీతం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే (మిగతా వార్త 2వ పేజీలో)

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగలేదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరోః**
నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతోసుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు.తమచర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వైద్య కళా శాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , హెచ్ఓడి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్యకళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయలేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెం టర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను



అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్‌గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రంతఆలయంలో ఆండాళ్అమ్మవారినిప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువైఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారు చేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు.గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 21,44,808/-.



## రేగోటి ఉషారాణికి ఇళయరాజా త్రీ స్టార్ అవార్డు బహుకరణ

**మోత్కూర్, మేజర్ న్యూస్:**




హైదరాబాదులోని అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో మోత్కూర్ కు చెందిన రేగోటి ఉషారాణికి ఇళయరాజా త్రీ స్టార్ అవార్డును బహుకరించి ఘనంగా సన్మానించారు. తనదైన గాన స్వరముతో సినీ గీతాలను ఆలపించి అక్కడికి విచ్చేసినటువంటి పెద్దలతో పాటు, ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండు ప్రసాద్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, నారాయణ, వంగరి రాములు, వంగరి యాదగిరి తదితరులు అభినందనలు తెలిపారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**చింతపల్లి మేజర్ న్యూస్:**



జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాలను ఘడియ గౌరారం పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు బి.వెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ ప్రతిభను వెలికి తీయడానికి 8వతరగతి, 9వతరగతి 10వతరగతి విద్యార్థులకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పరీక్షలు ఉంటాయని అయన అన్నారు. పాఠశాల స్థాయి లో పరీక్షలు నిర్వహించిన తర్వాత మండల స్థాయిలో నవంబర్ 21 వ రోజు ఉంటుందని అయన అన్నారు. చెకుముకి పరీక్ష ల వలన విద్యార్థిని, విద్యార్థులలో సైన్స్, గణితం, సోషల్ సబ్జెక్ట్ లలో వివిధ పాఠ్యాంశాలలో విషయ అవగాహన పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్య యులు కె .వాణికుమారి,పి. భాగ్యలక్ష్మి, కె.కృష్ణారెడ్డి, ఎస్.హేమ, జి.సుమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వందేమాతరం గేయఆలాపన

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలోని విద్యానగర్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వందేమాతరం గేయం 150ఏళ్ల సంబరాలు పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సామూహిక గేయఆలాపన చేశారు.కార్యక్రమంలో గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మి పాల్గొన్నారు.

## రాయినిగూడెం వద్ద రోడ్డు భద్రత చర్యలు

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**




సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామం సమీపంలో కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి పై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, రహదారి భద్రతను పెంచే దిశగా గరిడేపల్లి పోలీసు అధికారులు ముందుకు వచ్చారు.గరిడేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహకారంతో రహదారి పై స్టాప్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా వాహన వేగం నియంత్రణ, డ్రైవర్లకు జాగ్రత్త సూచనలు చేరవేయడమే లక్ష్యంగా పోలీసుశాఖ చర్యలు చేపట్టింది.ఎస్సై మాట్లాడుతూ"జాతీయ రహదారి అయినప్పటికీ, గ్రామం వద్ద వాహనాలు అధిక వేగంతో రావడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ బారికేడ్లు ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయి" అని తెలిపారు.జాతీయ రహదారిలోనూ గ్రామాల వద్ద వేగాన్ని తగ్గించాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి, రాత్రి సమయంలో హై స్పీడ్ తగ్గించాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగలేదు

(మొదటి పేజీ తరువాయి)

ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ ఉన్నారు.

## ఈనెల 14న బహిరంగ వేలం

**కనగల్, మేజర్ న్యూస్:**

మండలంలోని ధర్వేశిపురం ఆలయం వద్ద వివిధ వస్తువుల విక్రయాలకు ఏడాది కాలం 2026 కల్పించుటకు ఈనెల 14న టెండర్ బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చీదేటివెంకటరెడ్డి, ఈవో నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. కొబ్బరికాయలకు వేలంలో పాల్గొన్నవారు రూపాయల 10 లక్షలు, లడ్డు పులిహోరా రూ. రెండు లక్షలు, పూలు పండ్లకు రూపాయలు మూడు లక్షలు, గాజుల అమ్మకాలకు రూపాయల ఒక లక్ష, ఆలయ ఫంక్షన్ కి రూపాయలు 50,000, దేవస్థానం వద్ద ఫోటోలు తీయటానికి రూపాయలు ఇరవై వేలు చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. నేల 14న మధ్యాహ్నం లోపు డీడీలను ఆలయం వద్ద ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు వేయాలని సూచించారు.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో వందేమాతరం గేయాలాపన

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**




పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో వందేమాతరం 150ఏళ్ల సంబరాలు భాగంగా ఉపాధ్యాయులు కలిసి సామూహిక వందేమాతరం గేయాలాపన చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవి, శ్రీను, నర్సింహా, లింగస్వామి, జంగయ్య, జానయ్య, స్వామి, శిరీష, భాగ్యలక్ష్మి, రజిని పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ మద్దతుగా యాదవ సంఘ నేతలు ప్రచారం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా చౌటుప్పల్ యాదవ సంఘ నాయకులు ప్రచారం చేశారు.భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలువాలని ఆశాభావం వ్యక్తపరిచారు.కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,మండలం సంఘ గౌరవ అధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శులు గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్, ఉపాధ్యక్షుడు గజ్జి పాండు యాదవ్,మెండే బుచ్చయ్య యాదవ్, అవిశెట్టి నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకే వందేమాతర గీతాలాపన

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ రోజు చారిత్రాత్మక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికిమంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయగీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**
మోత్కూర్ మండలంలోని సదర్శాపురం నుండి కొమ్మూరి బావి వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పంచాయితీ ఇంజనీరింగ్ విభాగం ద్వారా సదర్ శాపురం నుండి కొమ్మూరి బావి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం సిడిపి నాలుగు లక్షల అంచనా నిధులతో 2024 లో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ శిలాఫలకం వేసి దాదాపు 18 నెలలు గడుస్తున్నా, వేసిన శిలాఫలకం శిదిలావస్థకు చేరినా, ఇప్పటికి ఏలాంటి పనులు ప్రారంభించకుండా వదిలి వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, దొండ లింగయ్య, మెతుకు సాయిలు తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెలు అపహరించే ముఠా పట్టివేత

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**



రాత్రిపూట గొర్రెలు, మేకలను అపహరించే దొంగల ముఠాను గొర్రె కాపరులు పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఇటీవల గొర్రెలు, మేకల అపహరణ ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. దీంతో గ్రామంలోని గొర్రెలు, మేకల కాపలాదారులు గొర్రెల దొడ్ల వద్ద అర్ధరాత్రి పూట మాటువేసి కూర్చున్నారు. అదే సమయంలో ఇద్దరు యువకులు గొర్రెలు అపహరించేందుకు అక్కడికి రావడంతో సదరు ఇద్దరు యువకులను పట్టుకొని గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిలబెట్టి చితకబాదడం తో తాము ఎక్కడెక్కడ గొర్రెలు, మేకలు అపహరించారనే విషయాన్ని వెల్లడించడంతో ప సదరు నిందితులిద్దరిని చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు.

## నూతన వధూవరును ఆశీర్వదించిన తిరుమల్ రెడ్డి..

**నూతనకల్,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాసోజు సతీష్ నవ్యల వివాహ మహోత్సవానికి శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు కారింగుల గణేష్ గౌడ్,కొండ దిలీప్ రెడ్డి,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కనగల్ మేజర్ న్యూస్:**



మండలంలో ని చెట్ల చెన్నారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టకుంట నాగయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి పూలమాలు లేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పంపిన పదివేల రూపాయలు ఆర్థిక సాయంను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, ఏసిఎస్ చైర్మన్లు వంగాల సహదేవ్ రెడ్డి, డ్యూటీ శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచ్ కన్నెబోయిన చంద్రయ్య, ఉప సర్పంచ్ కాటేపల్లి మధు, సీనియర్ నాయకులు పేర్వాల రామారావు, మాజీ వార్డ్ మెంబర్ రొయ్య సైదయ్య, పగడాల పగడాల యాదయ్య,నాగభూషణాచారి, యాదగిరి, రాములు, బ్రహ్మయ్య, యాదయ్య, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా పశు వైద్యాధికారి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**




సామూహిక గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం కాలనీలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ డి. శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ఈనెల 15తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నేరేడుచర్ల మండలంలో పశువైద్య సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి ఈ వారం రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని ఆదేశించారు. టీకాలు నిల్వ ఉంచినప్పుడు కోల్డ్ చైన్ మెయింటెన్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ కందుల సత్యనారాయణ, పశు వైద్య సిబ్బంది దుర్గా భవాని, ఎండి ఇస్మాయిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 999కే 144 గజాల ప్లాట్!

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**
రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పుడు నయా ట్రెండ్ నడుస్తుంది. ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు మందగించడంతో స్థిరాస్తుల యజమానులు వినూత్న తరహాలో ఆలోచించి లక్కీ డ్రా పద్ధతికి శ్రీకారం చుడుతున్నారు. చౌటుప్పల్ పట్టణ పరిధి లక్కారం గ్రామంలో 144 గజాల ఇంటి స్థలాన్ని సైతం లక్కీ డ్రా పద్ధతిన విక్రయించేందుకు మండల పరిధి పంతంగి గ్రామానికి చెందిన ప్రజాసేవ ఫౌండేషన్ ప్రతినిధి తూర్పింటి రవి ముందుకువచ్చారు. లక్కారంలో ఆయనకున్న నూట 44 గజాలు ఓపెన్ ప్లాట్ ను అవసరానికి అమ్ముదామంటే కొనడానికి ఎవరు ముందుకు రావడం లేదని దీంతో లక్కీ డ్రా పద్ధతికి మొగ్గు చూపారు. రూపాయలు 999కే కూపన్ ధర నిర్ణయించి 20 లక్షల విలువైన ప్లాటును లక్కీ డ్రా ద్వారా దక్కించుకోవచ్చని కోరుతున్నారు.

## జనవాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జనావాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని జిల్లా రెవిన్యూ అధికారికి, జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ కు వివిధ పార్టీల నాయకులు శుక్రవారం వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండగోని రామచంద్ర గౌడ్,కలిమెల నర్సయ్య, బుర్ర శ్రీను, మందుల సురేష్,ఎడ్ల నరేష్,గుండు శ్రీను, బీసు మధు, ఉప్పలయ్య,శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

## 150 ఏండ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం..

**నూతనకల్,మేజర్ న్యూస్:**



స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చి, ప్రజల హృదయాల్లో దేశభక్తిని వెలిగించి, భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గీతం వందేమాతర గీతమని ఎంపీడీవో సునీత అన్నారు.శుక్రవారం వందేమాతరం150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సామూహిక గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పాల్గొన్నారు.

## నూతన సబ్ రేషన్ షాపులను ప్రారంభించిన తహసిల్దార్

**తుర్కపల్లి, మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తుర్కపల్లి మండలంలో రెండు నూతన రేషన్ సబ్ సెంటర్ లను ప్రారంభించినట్లు తాసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిగా గుర్తించి జేతురామ్ తండాకు, గొల్లగూడెం రేషన్ షాప్ నుండి రామోజీ నాయక్ తండా వాసుల నిమిత్తం వారి తండాలో రేషన్ నూతన సబ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సివిఎస్. విజయసింహారెడ్డి. ఆర్ ఐ రఘురామారావు. రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయం

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**



స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.బంకిం చంద్ర ఛటర్జీ రచించి నేటికీ 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా మండల పరిధి పంతంగి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులతో కలిసి వందే మాతరం గేయం ఆయన ఆలపించారు. ఆయన మాట్లాడుతు.. వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో రైతులు చినుకని నర్సింహా, వెంకటేష్, సాయిలు, మల్లేష్, అనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం ఆలపించినవిద్యార్థులు

**నడిగూడెం మేజర్ న్యూస్ :**



వందేమాతరం గీతానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నడిగూడెంలో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతర 150ఏళ్ల వేడుకలు

**పాలకీడు, మేజర్ న్యూస్ః**



జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా సగర్వంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాలకీడు లో ఎంఈఓ ఇంజమూరి కాటయ్య తోటి ఉపాధ్యాయులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కమలాకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గీత. రక్షకబట నిలయంలో ఎస్సై రువ్వ కోటేష్ . పాలకీడు ఎంపీపీ ఎస్ స్కూల్ లో బాబు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## వందే మాతరం" సామూహిక గానం

**చింతపల్లి, మేజర్ న్యూస్ః**



జాతీయ గీతం "వందే మాతరం" 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ఉదయం "వందే మాతరం" పూర్తి అధికారిక వెర్షన్‌ను సామూహికంగా గాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఇక్బాల్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నడిగూడెం మేజర్ న్యూస్ :**

గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడు మొలుగూరి నరసింహారావు కుటుంబాని తోటి కార్మికులు ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్మికుల ద్వారా సేకరించిన 23 వేల రూపాయలను పంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నరసింహారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు అదే విధంగా రత్నవరం గ్రామానికి చెందిన మరొక గ్రామ పంచాయతీ కార్మికుడు పాముల నాగరాజు తండ్రి పాముల వెంకన్న గత రెండు రోజుల క్రితం మరణించగా గుర్తుని చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు



షేక్ సుభాని, చెమట నాగరాజు, చాపల వెంకన్న, అల్లి వీరస్వామి, చిలకల కమలాకర్, వెంకట్రామయ్య, మొలుగురు వెంకమ్మ, భువనేశ్వర్,పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ పనులను అడ్డుకున్న రైతులు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో బునాది గాని కాలువ పనులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు.గతంలో 2012 లో కాలువ పనుల సమయంలో కల్వర్టు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు కల్వర్టు నిర్మించలేదని, దీంతో రైతులు సుమారు 30 మంది రైతులు వారి వ్యవసాయ బావులకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని ఇచ్చిన హామీ మేరకు, తమ ఇబ్బం దుల దృష్ట్యా రెండు కల్వర్టులు గాని, ఒక కల్వర్టు గాని నిర్మించాలని బునాది గాని కాలువ పనులను రైతులు అడ్డుకున్నారు. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాధలను అర్థం చేసుకొని కల్వర్టు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గజ్జి గంగయ్య, కన్నెబోయిన మల్లేష్, కొణతం మల్లారెడ్డి, గజ్జి మల్లేష్, కొణతం మహేందర్ రెడ్డి, కన్నెబోయిన కృష్ణ,కన్నెబోయిన పరమేష్, గజ్జి రాములు, కొణతం చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ని సన్మానించిన యాదవ సంఘ నేతలు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ ఇడబోయిన పద్మ యాదవ్ ను యాదవ సంఘ నేతలు కలిసి సన్మానం చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్,మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు గంగనబోయిన వెంకటేష్ యాదవ్,మార్గం నర్సింహా యాదవ్ మండల ఉపాధ్యక్షుడు గజ్జి పాండు యాదవ్,మల్లన్న దేవాలయ ఉపాధ్యక్షుడు మెండే బుచ్చయ్య యాదవ్, ఆవుశెట్టి నర్సింహా యాదవ్ పాల్గొన్నారు.

## రోడ్డు పునర్నిర్మాణానికి ఏర్పాట్లు

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో గ్రామ పెద్దలు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను రోడ్డు నిర్మాణ పనులు చేయించాలని కోరడంతో హైవే రోడ్డు నుండి గ్రామం గుండా వెళ్లే తారు రోడ్డును పునర్నిర్మాణం చేసేందుకు శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, తాజా మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, అశోక్,యుధిష్టర్ రెడ్డి,లింగాల అనిల్ గౌడ్,తొనుకునూరి సతీష్ గౌడ్,లింగాల లోకేష్ గౌడ్,మహేష్ గౌడ్, సైట్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతర 150ఏళ్ల వేడుకలు

**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః**



వందేమాతరం గీతమును, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై విద్యార్థులచే వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ వద్ద సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్, జిల్లా పరిషత్ తుంగతుర్తి వ్యాయామం ఉపాధ్యాయులు యాకయ్య, శ్రీ విద్యా భారతి పాఠశాల ఉపాధ్యాయులు అంబటి రమేష్, సురేష్ స్థానిక ఎస్సై ఆర్ క్రాంతి కుమార్, తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

**చండూరు, మేజర్ న్యూస్ః**

చండూరు పోలీస్ స్టేషన్ పరిదిలో ఈనెల 4న రాత్రి ఇద్దరు కానిస్టేబుల్ లు గస్తీ తిరుగుతుండగా అర్ధ రాత్రి సమయంలో భవానీ ఫంక్షన్ హాల్ ప్రక్కన మద్యం బాటిల్ లతో ఉన్న 1.కారింగు క్రాంతి కుమార్ తండ్రి యాదయ్య, 2. మహమ్మద్ సాజిద్ బాబా తండ్రి అహ్మెద్, 3. మహమ్మద్ నాసర్ పాషా తండ్రి గౌస్ మియా అను ముగ్గురు వ్యక్తులను చూసి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ వారు వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలి అని సూచించగా సదరు వ్యక్తులు పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించి, దుర్భాశలాడుతూ దాడి చేశార.,' కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు చండూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి శుక్రవారం రోజు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని ఎస్సై వెంకన్న గౌడ్ తెలిపారు.

# స్వాతంత్త్ర్య సమరంలో వందేమాతర గేయానిది ప్రత్యేక స్థానం

నార్కెట్ పల్లి: మేజర్ న్యూస్:

భారత స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర గేయానిధి ప్రత్యేక స్థానమని జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ పేర్కొన్నారు. బంకించంద్ర చటర్జీ వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగాశుక్రవారం నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని నల్గొండ చౌరస్తాలో జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతర గేయాలపన కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన నాటి ఉద్యమకారులతోపాటు సామాన్య రైతు వరకు ప్రతి ఒక్కరు వందేమాతరం నినాదంతో ఐకమత్యాన్ని ప్రదర్శించి తమ స్వతంత్ర రాజ్యాధికార కాంక్షను నెరవేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మహాత్మా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో పాటు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సుభాన్, బిజెపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, జనగణమన ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



జేరిపోతుల భరత్, వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, బిల్లా కంటి శ్రీకాంత్, పల్లెర్ల నాగరాజు, పాల్వాయి భాస్కర్ రావు, బండారు రమేష్, గణేష్, శ్రీను, శివ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:




విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించు కోవాలని ఎస్సై బి మోహన్ బాబు కోరారు. జాతీయ గేయం వందేమాతరం గీతాలాపన 150 సంవత్సరాలు పూర్తయినసందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ బాబు మాట్లాడుతూ వందేమాతరం గీతం దేశ స్వాతంత్రానికి నాందిగా నిలిచిందన్నారు. విద్యార్థులు భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో గ్రీన్‌వుడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్ద సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు.జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పురస్కరించుకుని సామూహిక గీతాలపాన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు కార్యక్రమంలో పాల్గొని వందేమాతరం గీతాలపన చేశారు. యాదగిరిగుట్ట ఎస్‌హెచ్‌వో భాస్కర్,రూరల్ సీఐ శంకర్ గౌడ్,ట్రాఫిక్ సీఐ కృష,వివిధ పాఠశాలల విద్యార్థులు,అధ్యాపకులు,స్థానికులు..అలాగే యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పరిపాలన కార్యాలయంలో ముందు సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు..కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఎస్పీఎఫ్ అధికారులు,ఆలయ అర్చకులు,పురోహితులు,ఆలయ సిబ్బంది,ఎస్పీఎఫ్ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది గీతాలాపన చేశారు.

## వందేమాతరం 150ఏళ్ల సంబరాలు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :

పట్టణ కేంద్రంలోని జెబిఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వందేమాతరం 150ఏళ్ల సంబరాలలో భాగంగా కేంద్రా, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులుకలిసి వందేమాతరంగేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, కరస్పాండంట్ గంగాపురం నిర్మల,ఉపాధ్యాయులు సంకటి అంజయ్య, ఎండి సన, రంజిత్, మాధవి,కృష్ణవేణి, చినుకని యువరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో శుక్రవారం నాడు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైద్యశాల ఆవరణలో పశు వైద్య డాక్టర్ రవి నాయక్, గాంధీ, భారతమాత, చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ గీతా ఆలాపన చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రియాజ్, ఓ ఎస్ రియాజ్, రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతర గీతాలాపన

గరిడేపల్లి, మేజర్ న్యూస్ః



వందేమాతర గీతం స్వాతంత్రవోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందనిఈ గేయానికి ప్రభావితులై ఎందరో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారనిఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్ అన్నారు, శుక్రవారం వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం అర్థం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శోభన, ఖాజా, ధనలక్ష్మి, నాగేందర్, కృష్ణ ప్రసాద్, గోవింద్ రెడ్డి, కృష్ణారావు, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

## 150 ఆకారంలో మానవ హారం

త్రిపురారం, మేజర్ న్యూస్:



వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా త్రిపురారం మండలం లోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్దులు వందేమాతరం గీతాన్ని ఆలపించి అనంతరం 150 ఆకారం లో మానవహారం గా కూర్చున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు వందేమాతరం గేయ రచయిత అయిన బంకించంద్ర చటర్జీ గురించి మరియు ఆ గేయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

## విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు అలవర్చుకోవాలి

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:



విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు అలవర్చుకోవాలని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల స్థాయి చెకుముకి 2025 ప్రశ్న పత్రాన్ని ఎంఈఓ సైదా నాయక్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుమహబూబ్ జానితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానం, శాస్త్రీయ విలువల పట్ల అవగాహన పెంచుకోవాలని, సమాజంలో సమూల మార్పులకు రేపటి భవిష్యత్తుకు కారణం మీరే అని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరికొండ వెంకటయ్య, వేముల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :



పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో శ్రీ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై శుక్రవారం ప్రారంభించారునిర్వాహకులు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ, సీనియర్ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్, బొడిగే బాలకృష్ణ, ఉడుగు రమేష్, మాజీ వార్డు కౌన్సిలర్ బాబా షరీఫ్, బండమీది మల్లేష్, మండల నాయకులు అర్థ వెంకట్ రెడ్డి,ఎర్రగోని లింగస్వామి, జంగయ్య గౌడ్, గణేష్, ఎర్రగోని నరేష్, నిర్వాహకులు బండిగారి వెంకటేష్,ఎర్రగోని నరేష్, సార శేఖర్ . పాల్గొన్నారు.

## వందేమాతర గీతాలాపన

గరిడేపల్లి, మేజర్ న్యూస్ః

గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామం ఉన్నత పాఠశాలలో వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ రాయినిగూడెం పాఠశాల విద్యార్థులతో గ్రౌండ్ మొత్తం ఒకేసారి వందేమాతరం గీతం ఆలాపన చేశారు. అనంతరం గరిడేపల్లి మండలంలోని ప్రధాన రహదారి ఎన్ హెచ్ 65 పై తరచూ ప్రమాదాలు జరుగు ప్రదేశాలలో హుజూర్నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలోరాయినిగూడెం , అప్పన్నపేట, గుర్తించి అక్కడ ప్రమాద నివారణ బోర్డులను రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాల్దూరు సందీప్ ,గుండు రామాంజి. పలువురు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను పరిష్కరించాలి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన ప్రజలు అంటువ్యాధులు, విషజ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు హెల్త్ క్యాంపులు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని రక్షించాల్సిన ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిసి రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలపై ఈ నెల 9వ తేదీన జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల



అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఖాసిం, తంగేళ్ల గోపరాజు, అన్నమనేని మాధవరావు, షేక్ సైదా,తేనె సీతారాములు, బండి గోపి పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

**చిట్యాల,మేజర్ న్యూస్:**



వందేమాతరం 150వ వార్షికోత్సవంసందర్భంగా, దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,పాఠశాలల్లో ఈ గీతాన్ని సామూహికంగా ఆలపించమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించినట్లు చిట్యాల ఇంచార్జ్ తహసీల్దార్ బి విజయ, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఇన్చార్జి విద్యాధికారి సైదా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారంచిట్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో కార్యాలయ సిబ్బందితో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు..

## మెగా పశు వైద్య శిబిరం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్::**



మండల పరిధిలోని జూలూరు,కాప్రాయపల్లి, పెద్దగూడెం గ్రామాలలో శుక్రవారం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశువైద్య, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి, ఐఏఎస్ ,పివిఎన్ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ డీన్ ఆఫ్ స్టూడెంట్ ఫాకల్టీ ఉదయ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 700 పశువులకు గాలికుంటు టీకాలు,150 పశువులకు పశువైద్య చికిత్సను, 800 జీవాలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు.అలాగే యూనివర్సిటీ అధ్యాపకులు రైతులకు పశుపోషణ మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డాక్టర్ డి మాధురి,డా"కళ్యాణి, డాక్టర్ విశ్వేశ్వర్, డాక్టర్ కవిత , జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జానయ్య ,వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రమణారెడ్డి ,పోచంపల్లి పశువైద్యులు డా. అశోక్ బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రఘు ,కిషోర్, జిల్లా పశు వైద్యులు డాక్టర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి ,డాక్టర్ పృథ్వి ,డాక్టర్ శ్రీకాంత్, పోచంపల్లి వ్యవసాయ అధికారి శైలజ , పశు వైద్య సిబ్బంది ,గోపాలమిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచిన వందేమాతర గీతం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు.శుక్రవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో 'వందేమాతరం' గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ యువతలో జాతీయ స్ఫూర్తి పెంపొం దించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పిలుపునిచ్చారుఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ పందుల మారయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సింగం వెంకన్న పాల్గొన్నారు. రైతులు చివర్ల పాపయ్య, జనగాం నరసింహ, ఒంటెపాక నరసింహ, బలుగూరి ముత్తయ్య, బొల్లం సైదులు, ఎల్లయ్య, యాదయ్య, ఖమ్మంపాడు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150ఏళ్ల వేడుకలు

**గుండాల, మేజర్ న్యూస్:**



శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని స్కూల్ విద్యాలయంలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో గుండాల ఎస్సై తేజం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత పలు నాయకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశాల రక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆటలోనైనా.. అంతరిక్ష ప్రయోగాలలోనైనా ఏ రంగంలోనైన అంతర్జాతీయ స్థాయిలో మన దేశం గెలిచినప్పుడు ప్రతీ భారతీయుడి హృదయ విజయ గీతం వందేమాతరం అవుతుంది. అపరిమిత ఆనందంతో మనసంతా ఉప్పొంగిపోతుందన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు దివిస్ ప్రతినిధులు బి గోపి,జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధి జై కేసారం, అస్సోనిగూడెం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణంలో దివిస్ పరిశ్రమ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ ప్రారంభించారు.ఈ శిబిరంలో విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ శివ పర్యవేక్షణలో హెల్త్ చెకప్ నిర్వహించి సంబంధిత ఔషధాలు పంపిణీ చేశారు. శిబిరంలో ప్రధానోపాధ్యాయురాలి ఏకే రమాదేవి, శోభ, ఐ వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తా

**గుండాల, మేజర్ న్యూస్:**



గుండాలమండలం మసాన్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అలకుంట్ల స్వామి పెంకుటిల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసం కావ డంతో ఎమ్మెల్యేకు ఆవేదనను విన్నిం చారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి రెండోవిడతలో ఇందిరమ్మఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## పిల్లల ఆరోగ్య అభివృద్ధికి పోషకాహారం అత్యంత అవసరం

**మునుగోడు, మేజర్ న్యూస్:**



పిల్లల ఆరోగ్య అభివృద్ధికి పోషకాహారం అత్యంత అవసరం అని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మొగుదాల శ్యామల అన్నారు.శుక్రవారం మండలంలోని కొంపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని ఆమె మాట్లాడుతూ తల్లులు చిన్నారులకు సమయానికి ఆహారం, పాలు ఇవ్వాలని సూచించారు.అనంతరం మహిళలకు పౌష్టికాహారం, తీపి పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ బాబా, అంగన్వాడీ టీచర్ కళమ్మ, సహాయకురాలు లక్ష్మమ్మ ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



గీత కార్మికుల న్యాయపరమైన డిమాండ్ నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గీతకార్మికుల సంఘం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు శుక్రవారం తెలం గాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ నేలపట్ల నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురిగి చలపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రూ 13 కోట్ల ఎక్స్గ్రేషియా బకాయిల విడుదల చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గీత కార్మికులందరికీ వృత్తి రక్షణ కవచాలు పంపిణీ చేయాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికునికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరగోని లాలు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తెలంగాణ గీత పనివాళ్ల సంఘం మండల మండల ప్రధాన కార్యదర్శి వనం వెంకన్న, గీత సంఘం నాయకులు ఈదులకంటి కైలాసం, అయితగోని లింగస్వామి, ధోటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో అన్ని విభాగాలను పరిశీలించిన ఈవో

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**
కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకట్రావ్ శుక్రవారం రోజు దేవస్థాన అన్ని విభాగములు, ఆలయము, ఆలయ పరిసర ప్రాంతములు మాడవీదులు, శివాలయము ,శివాలయ మెట్ల మార్గం, కొండపైన పుష్కరిణి, ప్రసాద విక్రయము, సేల్స్ కౌంటర్ , మొదలగు విభాగములు పరిశీలించినారు.ధర్మ దర్శనము క్యూ లైన్ మొదలుకొని ఆలయము వరకు అన్ని క్యూ లైన్స్ యందలి సదుపాయములు పరిశీలించారు. క్యూ లైన్ మూమెంట్ కు సంబందించి ఇంజనీరింగ్ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు.భక్తులకు నిరంతరణ ఉచిత ప్రసాద వితరణ పరిశీలించారు. ప్రసాదము అంతరాయం లేకుండా అందేలా చూడాలని ఆలయ అధికారులను అదేశించారు. పులిహోర నాణ్యతను మరింత పెంచాలన్నారు. అనుబంధ శివాలయంనుపరిశీలించారు. రాబోవు రెండు సోమవారములు, మాస శివ రాత్రి, ఏకాదశి రోజులలో శివాలయము నందు కూడా ఉచిత ప్రసాదము ఏర్పాటు చేయుటకు ఆదేశించారు పుష్కరిణిలో పుష్కరిణి స్థాన సంకల్పం కు సంబధించి సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణి ప్రదేశం వద్ద భక్తులకుఅందుబాటులోఉండే విధముగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రసాదం తయారీ, కౌంటర్స్ పరిశీలించారు. భక్తులకు సరిపడా లడ్డు, పులిహోర ప్రసాదం అంతరాయము లేకుండా సరఫరా చేయుటకు సంబంధిత అధికారులు ఆదేశించారు. కొండపైన



కొబ్బరికాయల దుకాణం, కార్తీకదీపం స్టాల్స్, రేట్స్ పరిశీలించారు. తప్పని సరిగా నిర్ణీత రుసుముకే టెంకాయలు, వస్తువులు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. లేనియెడల టెండర్ రద్దు పరచబడునని తెలిపారు. . అదే మాదిరిగా కార్తీకదీపం స్టాల్స్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భద్రతా ప్రమాణాలు కూడా పరిశీలించారు. కార్యనిర్వహణఅధికారి వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జె.దయాకర్ రెడ్డి, ఇంచార్జి డిఈవో జె కృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి పి నవీన్ కుమార్, మహేష్ ,శంకర్ నాయక్, ఎస్పీఎఫ్ ఆర్ ఐ షగిరి రావు, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# చెత్త డంపింగ్ యార్డ్ స్థలాన్ని ప్రజలకు ఇబ్బందులు లేనిచోట కేటాయించాలి

**చిట్యాల, మేజర్ న్యూస్:**



చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో చెత్త డంపింగ్ యార్డ్ స్థలం రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం నాడు స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిసి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.శివనేనిగూడెం గ్రామంలోని 355 సర్వే నంబర్లో మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి లో చెత్తను మొత్తం డింపింగ్ చేయడం వల్ల దుర్వాసన లేవటమే కాకుండా, దోమలు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్నీ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, నాయకులు ఐతరాజు యాదయ్య,పాలమాకుల అర్జున్,చొప్పరి లింగయ్య,మహాలింగా రెడ్డి, పోతులూరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయం ఉద్యమకారులకు తారక మంత్రం

**ఆలేరు,మేజర్ న్యూస్ :**




స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గేయం ఉద్యమకారులకు తారక మంత్రంగా మారిందని ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు.వందేమాతర గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా ఆలేరు ఎన్సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్సీసీ క్యాడెట్లు,ఉపాధ్యాయులు కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించారు వందే మాతర గేయం సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు. .కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశమంతటినీ ఏకం చేసిన సమర నినాదం ఇదే. విద్యార్థులు ఆ స్ఫూర్తిని తమలో నింపుకొని దేశభక్తులుగా తీర్చిదిద్దుకోవాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, పోరెడ్డి రంగయ్య, ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ కుమార్, ఆర్ఐ పూర్ణచందర్,ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,నరేంద్ర స్వామి,జై సైదులు,రెడ్డిపల్లి సైదులు, పరమేష్, మేఘరాజు, శంకరరెడ్డి,హేమలత,స్వర్ణలత, జ్ఞాన ప్రసూన,రాధిక,మల్లేశం,శ్రీధర్,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం

**మునగాల, మేజర్ న్యూస్ :**



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ చేపట్టినటువంటి ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా బరాకత్ గూడెం , మాధవరం, గణపవరం గ్రామాలలో వరి కె.న్.ఎం.1638 రకం పండించిన రైతులు పొలాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. రామకృష్ణబాబు, మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు పాల్గొన, మాట్లాడారు ఈ రకం యొక్క లక్షణాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. జయశంకర్ విద్యాలయం వారి వరి రకాలు ప్రైవేట్ కంపెనీలకు ఏమాత్రం తీసిపోకుండా తెగుళ్లను, పురుగులను తట్టుకొని నాణ్యమైన గింజలతో మంచి దిగుబడును ఇచ్చే రకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ రకాన్ని ఇప్పుడు పండించిన రైతుల దగ్గర నుంచి విత్తనం సేకరించి వారు కూడా రాబోయే యాసంగి వచ్చే సంవత్సరం వాన కాలంలో కూడా ఈ రకాలను పండించుకుంటే వారి విత్తనాలను వారే తయారు చేసుకుని వాడుకోవడానికి అనువుగా ఉంటుంది అని సూచించారు.

# రూ. 50 వేల ఆర్థిక సహాయం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం కట్టవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ బాబు గత నెల రోజుల క్రితం గుండె పోటు కారణంగా మృతి చెందాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు ,తండ్రి మీద ఆధార పడి చదువుకునే జీవితాలు,తల్లికి మతి స్థిమితం లేదు.దీంతో చలించిపోయిన గ్రామస్తులు, శుక్రవారం 50 వేల రూపాయలు సేకరించి ఆ కుటుంబానికి అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి,కట్ట శ్రీశైలం, కట్ట లింగయ్య, పర్సన బోయిన వెంకన్న, కట్ట రామకృష్ణ ,కట్ట వెంకటేశం, చాడ రాంబాబు ,చాడ రవి, కట్ట మల్లేష్ ,కట్ట నరసింహ కట్ట, ఏడుకొండలు కట్ట సైదులు పాత పుల్లయ్య, గ్రామ యువకులు, స్నేహితులు , తదితరులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతం 150ఏళ్ల వేడుకలు

**హుజూర్ నగర్ మేజర్ న్యూస్**




'వందేమాతరం' గేయం 150వ సంస్మరణ సందర్భంగా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ బండి మోహన్ బాబు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, గ్రీన్ గుడ్ స్కూలు టీచర్లు విద్యార్థులతో 'వందేమాతరం' గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బండి మోహన్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యో ద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఈ గేయం దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది" అని తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఆలేరు,మేజర్ న్యూస్ :**




ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం రోజున ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి అంటూ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ?8,300 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరమవుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,సభ్యులు గోపగాని అభినవ్,చిలుకు సిద్దార్థ్,గుండ్రాజు విష్ణు వర్ధన్, మామిడాల సంపత్,నీల భరత్,చిన్నం పరుషం,కన్నాయ్ మణిదీప్,మహంకాళి సంజయ్,భూపతి బాలు,దొరగళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**చివ్వేంల, మేజర్ న్యూస్:**



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. చివ్వేంల మండల కేంద్రంలో ని ఉండ్రుగొండ గ్రామంలో ఐ కే పి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చివరి దాన్యం గింజను కొనుగోలు చేసే వరకు కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చే ధాన్యాన్ని సకాలంలో కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాపకులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరవత్ వీరన్న నాయక్,ఎ పి యం వెంకయ్య, సీసీ సైదులు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్అలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు.గుడిసె రామ కృష్ణ ,పల్లెటి వీరబ్రహ్మం ,బైరు సైదులు,సెంటర్ నిర్వహకులు కోడి యల్లమ్మ ,(వి బి కే) కనుకు ఉమ,ఈటుకూరి లక్ష్మమ్మ,పల్లేటి సావిత్రి,పల్లేటి నిర్మల, చిలుముల సైదులు, కాంపాటి ఏసోబు,మామిడి సందీప్,రైతులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమంలో వందేమాతర గీతం ఒక మహా ఉద్యమం

## పౌరులను ఏకతాటిపై నడిపిన గీతం ఎస్పీ నరసింహా

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**

స్వాత్రంత్ర ఉద్యమం లో వందేమాతర గీతం ఒక మహా ఉద్యమం అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. 150 వసంతాల వందేమాతర ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 2000 మంది పౌరులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు వందేమాతరం నినాదాలు భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థితిగతులను భారతదేశంలో ఉన్న పరిస్థితులను ప్రజల యొక్క అభిమతాన్ని తెలియపరుస్తూ బంకించంద్ర చటర్జీ ఈ వందేమాతర గీతాన్ని రచించారు . నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. వందేమాతర గీతం భారతదేశానికి స్వతంత్రం రాకముందు ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలను చైతన్య పరిచి ముందుకు తీసుకువచ్చి ఐక్యతతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు వందేమాతరం యొక్క గొప్పతనం ఈ పాట వలన ఎందరో త్యాగధనులు దేశం కోసం పోరాడిన గొప్ప చరిత్ర ఈ పాటకు ఉందని తెలిపారు. సూర్యాపేట పట్టణం




లో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ర్యాలీగా పాల్గొని వాణిజ్య భవన్ సెంటర్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు,వందేమాతరం గీతాలాపన కమిటీ సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, తోట శ్యామ్ ప్రసాద్, ప్రసన్న, దశరథ, సృజన కుమార్ , ఉపేందర్, వెంకట్ రెడ్డి, హైమవతి, శ్రీదేవి, నరసింహ,వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు..!

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



వరి పంట అమ్మకాల విషయంలో దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వరి తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను పొందాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, మాజీ సర్పంచ్ మాసనిలిమ చంద్రశేఖర్,మాజీఎంపిటిసివెంకటంపేటబాలయ్య, పాల్వాయి అనిల్ రెడ్డి, మేకల జగన్ రెడ్డి, మలిగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిచ్చు నాయక్ , ఫాక్స్ డైరెక్టర్ ఏడుకొండల గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, ఏపీఎం వెంకటేశం , పాండురంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, వెంకటయ్య, శ్రీరామ్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో సమస్యలను పరిష్కరించాలి

**తిరుమలగిరి, మేజర్ న్యూస్**



తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మిట్టపల్లి లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తిరుమలగిరి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు . అంతేకాకుండా డయాలసిస్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మందుల కొరతను నివారించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అటెండర్ ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలన్నారు. తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనం సోమయ్య, జిఎంఎ ఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, నాయకులు పానుగంటి శ్రీను, నలుగురి రమేష్, పడమటింటి నగేష్, పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్,మేజర్ న్యూస్:**



బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన టంటం ముత్యాలు గుండెపోటుతో మృతి చెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ 5 వేల రూపాయలు,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య,బండారి వెంకటేష్,తోరుపునూరి రవి, సిద్దగోని యాదగిరి,టంటం వెంకట్నర్సు,టంటం యాదగిరి,తిరుపెల్లి ఎల్లేష్,టంటం శ్రీను,రక్తని జంగయ్య,అంబటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా జాతీయ గేయాలాపాన


**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**



జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా సగర్వంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ దావఖానాలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హాజరై సిబ్బందితో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మునయ్య, రక్షకబట నిలయంలో ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "వందేమాతరం" 150వ వార్షికోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం "వందేమాతరం" 150వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ వందేమాతర గేయాలాపన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. కవీంద్రుడు బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గేయాన్ని రచించి నేటికి సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో ఈ గేయం నూతన స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించిందన్నారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిందని గుర్తుచేశారు. వందేమాతరం కేవలం ఒక పాట కాదని, భారతీయాత్మ సమష్టి స్వరమని చెప్పారు. యువత, విద్యార్థుల్లో జాతీయతా భావాన్ని, దేశభక్తిని పెంపొందిస్తోందన్నారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొపె. సర్ వైవీ దాసేశ్వర రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



వందేమాతరం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయినందున భారత మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ పాఠశాలలో లో సామూహిక జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 'వందేమాతర గేయం' భారత దేశ స్వాతంత్ర్య సాధనకు ఊపిరి పోసింది అని, అనేక ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది అన్నారు. నేటి పౌరులమైన మనం రేపటి తరానికి ఈ గేయం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, భూషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్ మరియు విద్యారర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**మునగాల, మేజర్ న్యూస్:**



ఆన్‌లైన్ మోసాల పట్ల మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. వాట్సప్‌ల ద్వారా వచ్చే లింక్‌లను ఓపన్ చేయరాదని, లాటరీ తగిలిందని,బహుమతి వచ్చిందని అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. మండలంలోని వ్యాపారస్తులు తమ దుకాణా ల వద్ద, మెయిన్ సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలియజేయాలని అన్నారు.